'పది' విద్యార్థికి ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాల్లో కొత్తమాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని గడ్డే ఆర్తి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైంది. ఆ విద్యార్థినికి గురువారం బోయనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి రూ. 15 వేల చెక్కు, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి జగనన్న ఆణిముత్యాలకు ఎంపికై ప్రశంసలు అందుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇది తమ పాఠశాలకే గాక, తమ గ్రామానికి కూడా గర్వకారణంగా ఉందని అన్నారు. గడ్డే ఆర్తి భవిష్యత్తులో ఎన్నో బహుమతులు సాధించాలని ఆకాక్షించారు.

వడివడిగా ఉప్పలూరు లిఫ్ట్

ఉప్పలూరు ఎత్తిపోతల పనులు ఊపందుకున్నాయి. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవ, కలెక్టర్ సహకారంతో రూ.ఆరు కోట్ల డిఎంఎఫ్ నిధుల సహాయంతో పనులు చేపట్టారు. గాలేరు-నగరి ప్రధాన కాల్వ నుంచి ముద్దనూరు మండలంలోని 87 మీటర్ల ఎత్తులోని ఉప్పలూరు తదితర ఆరు చెరువులకు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించే పనుల్ని నెలాఖరు నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో శరవేగంగా సాగుతున్నాయి. ఫలితంగా ఉప్పలూరు లిఫ్ట్ పరిధిలోని ఆరు చెరువుల పరిధిలోని రెండు వేల ఎకరాల్లో పండ్లతోటల సాగుకు ఊతం లభించనుంది.

పైప్‌లైన్ పనులు చేపడుతున్న కూలీలు

రూ.6 కోట్లతో ఊపందుకున్న పనులు
నెలాఖరు నాటికి పనుల పూర్తికి కసరత్తు
2,000 ఎకరాల హార్టీకల్చర్ సాగుకు ఊతం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు ఎత్తిపోతల పనుల పూర్తికి రంగం సిద్ధమైంది. ఈ ఏడాది మే 23న ఉప్పలూరు ఎత్తిపోతల పనులకు రూ.ఆరు కోట్లతో జిల్లా నీటిపారుదల శాఖ టెండర్లు పిలిచింది. ఎస్‌ఎల్ఆర్ కన్ స్ట్రక్షన్ కంపెనీ టెండరును దక్కించుకుంది. సదరు కాంట్రాక్టు కంపెనీ ఎత్తిపోతల పనులకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఆరు కిలోమీటర్ల మేర 45 సెంటీమీటర్ల డయామీటర్ల సామర్థ్యం కలిగిన పైప్‌లైన్ పనుల్ని శరవేగంగా సాగిస్తోంది. ఇప్పటికి 4.5 కిలోమీటర్ మేర సుమారు 70 శాతం పనుల్ని పూర్తి చేసింది. ఈ మేరకు 500 కెవి ట్రాన్స్‌ఫార్మర్స్, 600 హెచ్‌పి సామర్థ్యం కలిగిన విద్యుత్ సదు పాయాల్ని, 10 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసే సామర్థ్యం కలిగిన రెండు మోటార్లను ఏర్పాటు చేసే పనుల్ని శరవేగంగా సాగిస్తోంది. ఈ నెలాఖరు నాటికి ఎత్తిపోతల పనుల పూర్తి దిశగా సాగిపోతోంది. గాలేరు-నగరి ప్రధాన కాల్వ 22వ కిలోమీటర్ నుంచి 87 మీటర్ల ఎత్తులోని ఆరు చెరువుల పరిధిలోని తాగు, సాగునీటిని అందుబాటులోకి తేనుంది. ఇందులో ఉప్పలూరు చెరువు కింద 69 ఎకరాలు, ఉప్పలూరు చిన్నచెరువు పరిధిలో 45 ఎకరాలు, పూలచెరువు కింద 40 ఎకరాలు, కొలవలి చెరువు పరిధిలో 15 ఎకరాలు, వేపరాల చెరువు కింద 75 ఎకరాలు, పెనికలపాడు చెరువు పరిధిలో 30 ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ మేరకు సదరు చెరువుల పరిధిలోని పలు గ్రామాలకు సాగు, తాగునీరు అందు బాటులోకి రానుంది. ఫలితంగా భూగర్భజలాలు పెరిగి ఆయా చెరువుల కింద సుమారు రెండు వేల ఎకరాల మేరకు పండ్లతోటలు సాగులోనికి రానున్న నేపథ్యంలో సదరు చెరువుల పరిధిలోని గ్రామాల్లో ఆశావహ పరిస్థితి నెలకొంది.

నెలాఖరు నాటికి పూర్తి చేస్తాం

ఉప్పలూరు ఎత్తిపోతల పనుల్ని నెలాఖరు నాటికి పూర్తిచేస్తాం. 1500 అడుగుల మేర బోరుబావులు తవ్వినప్పటికీ నీటిచెమ్మ కనిపించని నేపథ్యంలో ఎత్తిపోతలు అనివార్యమని గుర్తించడమైంది. దశాబ్దాల తరబడి సాగునీటికి నోచని సదరు ఆరు చెరువుల పరిధిలోని గ్రామాలకు తాగు, సాగునీరు అందుబాటులోకి రానుంది. ఫలితంగా సుమారు రెండు వేల ఎకరాల్లో హార్టీకల్చర్ సాగు ఊపందు కోనుంది.

- ఎం.మల్లికార్జునరెడ్డి, జిఎన్ఎస్ఎస్ ఎస్ఇ, కడప.

బద్వేల్ : మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

-ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కార్పొరేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను, ఇంజినీరింగ్, అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. చనిపోయిన, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని పేర్కొ న్నారు. పర్మినెంట్ కార్మికులకు సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. క్లాప్ డ్రైవర్లకు రూ.18500 జీతం వర్తింప చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్‌కు ఉద్యోగ, కార్మికులందరికీ అధికారులే అర్హత కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు కంచుపాటి తిరుపాల్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం వేస్తే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేస్తానని మాట ఇచ్చి మునిసిపల్ కార్మికులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల తరుణంలో మున్సిపల్ కార్మికులు తమ సత్తా ఏమిటో చూపుతారని, ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చ రించారు. ఈ నెల 30 వరకు ఈ ప్రభుత్వ నుంచి సమాధానం కోసం ఎదురు చూస్తామని సమస్య పరిష్కారం కానీ పక్షంలో జులై 1 నుంచి పెద్ద ఎత్తున అన్ని విభాగాల ఉద్యోగులను, కార్మి కులను సమాయత్తం చేసి నిరవధిక సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఇబ్బందులు పడితే అందుకు పూర్తి భాధ్యత ఈ ప్రభుత్వం దేనని సిఐటియుగా తెలియజేస్తున్నామన్నారు. ఇంజినీరింగ్, నర్సరీ, వాటర్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీస్ సిబ్బంది, క్లాప్ డ్రైవర్లు, శానిటేషన్ సిబ్బంది, మహిళలు డ్రైవర్లు, లోడర్లు, వేల మంది తమని పర్మినెంట్ చేస్తారని 20 సంవత్సరాలు పై బడి ఎదురు చూస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, కార్మికులు ప్రకాష్, శ్రీధర్ బాబు, కిరణ్ కుమార్, బ్రహ్మానందరెడ్డి, మస్తాన్, బాలాజీ, అసిబాబు, శివ, ప్రసన్న కుమార్, మస్తనమ్మ, లక్ష్మి దేవి, పెంచాలమ్మ, కొండమ్మ పాల్గొన్నారు. **బద్వేలు :** మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలుకై మున్సిపల్ కార్యాలయం వద్ద బద్వేల్ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో 40 వేలకు పైగా కాంటాక్ట్- ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా (ఆప్కాస్), రూ. 10 వేలకు పైగా సిపిఎస్ ఉద్యోగులు, 2 వేల మంది క్లాప్ డ్రైవర్లుగా పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా వైసిపి రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి 40 వేలకు పైగా ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్- ఔట్‌స్సోరింగ్ (ఆప్కాస్), సిపిఎస్ ఉద్యోగులు, క్లాప్ డ్రైవర్లు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిఐటియు పట్టణ నాయకులు రాజగోపాల్, బాలమ్మ యూనియన్ అధ్యక్షులు పులి శ్యాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్, తేళ్ల కిరణ్, పద్మి శెట్టి, రామయ్య పాల్గొన్నారు.

కడప : కార్పొరేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు

'అన్నమాచార్య'కు స్వయం ప్రతిపత్తి హోదా

ప్రజాశక్తి చింతకొమ్మదిన్నె

స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలకు స్వయం ప్రతి హోదా లభించిందని ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అన్నమాచార్య విద్యా సంస్థల అధినేత చొప్ప గంగిరెడ్డి, ప్రిన్సిపల్ సంయుక్తంగా మాట్లాడుతూ తమ కళాశాలలో అమలు చేసే విద్యా విధానాలు, అధ్యాపకుల పరిశోధన విభాగాలు, మౌలిక సౌకర్యాలు, విద్యార్థులకు అందించే సదుపాయాల నాణ్యతను పరీక్షించి యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా (అటానమస్)లభించినట్లు వారు తెలిపారు. అనంతరం అన్నమాచార్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి డైరెక్టర్ అభిషేక రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్‌లో తమ కళాశాలకు న్యాక్- ఏ గ్రేడ్ గుర్తింపు పొందడం, ఇప్పుడు అటానమస్ రావడం హర్షించదగ్గ విషయం అన్నారు ఈ విద్యా సంవత్సరం నుంచి కళాశాలలో ఎంబిఎ, ఎంసిఎ, పాలిటెక్నిక్ ప్రవేశం కోసం ఎఐసిటిఇ నుంచి అనుమతి లభించినట్లు తెలిపారు తమ కళాశాలకు స్వయం ప్రతి పత్తి హోదా రావడం పట్ల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్‌డికి పూలబొకే అందజేస్తున్న ఎన్‌జిఒ సంఘం నాయకులు

ఆర్‌డిని కలిసిన ఎన్‌జిఒ నాయకులు

ప్రజాశక్తి- కడప అర్బన్

వైద్య ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కెవిఎస్ అనిల్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగుల బదిలీల ప్రక్రియ లో భాగంగా పారదర్శకంగా చేయాలని కోరారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్‌కు ప్రభుత్వం ప్రాధాన్యత బదిలీలల్లో కలిపించాలని పేర్కొన్నారు. దీనిపై ఆర్‌డి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు తిమ్మారెడ్డి, కోశాధికారి నిత్య పూజయ్య, ఉపాధ్యక్షులు బాలపులయ్య, నాగలక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

19 నుంచి సెమిస్టర్ పరీక్షలు

కడప అర్బన్ : నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 19 నుంచి జులై 3 వరకు 4వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ విసి ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.స్కూల్ ఆఫ్ ప్లానింగ్‌లోని టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ టెక్నాలజీస్, కన్స్ట్రక్షన్ టెక్నాలజీస్ మేనేజ్మెంట్, గేమ్ డిజైన్ టెక్నాలజీస్, డిజిటల్ టెక్నిక్స్ ఫర్ డిజైన్ అండ్ ప్లానింగ్, ఇంటీరియర్ డిజైన్, కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ లోని పెయింటింగ్, ఫొటోగ్రఫీ, అప్లైడ్ ఆర్ట్, ఆర్ట్ హిస్టరీ విభాగాలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

దళితులపై దాడులు అధికం : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అగ్రకుల దురహంకారంతో పాలన సాగిస్తూ దళితులకు జీవించే హక్కు లేకుండా దాడులు ఎక్కువయ్యాయని టిడిపి అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సొంత నియోజకవర్గ పులివెందుల, లింగాల మండలం పెద్దకూడాల గ్రామంలో రెండేళ్ల కిందట నాగమ్మ అనే దళిత మహిళను విచక్షణా రహితంగా అత్యాచారం చేశారని చెప్పారు. దోషులను శిక్షించాలని ప్రతిపక్ష నాయకులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు ఆందోళన చేస్తే నాయకులపైనే అట్రాసిటీ కేసులు నమోదు చేశారని విమర్శించారు. నాగమ్మను విచారించేందుకు నాయకులు వెళ్తే గ్రామంలోని ఇళ్లకు బీగాలు వేయించి సాక్ష్యం లేకుండా చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇంత దుర్మార్గమైన ముఖ్యమంత్రి మరొకరు ఉండబోరని తెలిపారు. రెండు రోజుల కిందట సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరులో దళితుడు కృష్ణయ్యను అగ్ర కులస్తులు దారుణంగా హత్య చేశారన్నారు. పులివెందుల నియోజకవర్గంలో దళితులు ఇంకా ఎంతమంది హత్యలకు గురి అవుతారోనని ఆందోళన చెందుతున్నారని వాపోయారు. అత్యాచారాలు, హత్యలకు గురవుతూ ప్రాణాలు అరిచేతులు పెట్టుకుని జీవిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, మానవ హక్కుల సంఘం, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు, న్యాయ వ్యవస్థ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలపై చర్యలు : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప

సమావేశంలో మాట్లాడుతున్నచెప్పలి పుల్లయ్య

కార్మికులకు జీతాలు సరిగా ఇవ్వకుండా ఇఎస్ఐ, పిఎఫ్‌లు చెల్లించని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమాలకు పాల్పడుతున్న అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలపై అధికారులు కొరడా ఝులిపించాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ మాల్స్, హాస్పిటల్స్, స్కూళ్లల్లో సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ సిబ్బందికి మేనేజ్‌మెంట్ వారు జీతాలు డైరెక్టుగా కాకుండా ఏజన్సీలకు ఇవ్వడంతో వారు ఎవరికి ఇఎస్ఐ, పిఎఫ్ కట్టడం లేదన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న సంస్థలపై క్రిమినల్ కేసులు పెట్టి వారి గుర్తింపును, లైసెన్సులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో కార్మిక విభాగం నాయకుడు ఉదయ్ కేశవ కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ రమణ

సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి

ప్రజాశక్తి చింతకొమ్మదిన్నె

ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల కారణంగా ఎక్కువ మంది రైతులు సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నారన్నారని, యువ రైతులు వానపాముల తయారీ వాటి ఉపయోగాలు తెలుసుకోవాలని తిరుపతి సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఉటుకూరులో ఏర్పాటుచేసిన ఆర్య పథకంలో భాగంగా వానపాముల ఎరువులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విచక్షణారహితంగా రసాయనిక ఎరువులు వాడడం వల్ల భూ సమతుల్యత దెబ్బతిని తద్వారా ఉత్పాదికత తగ్గిపోతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భూసారన్ని పరీక్షించడం కోసం తక్కువ ఖర్చుతో అన్ని పోషకాలను మొక్కకు అందించే సేంద్రియ ఎరువులో వర్మి కంపోస్ట్ ఎంతో ముఖ్యమైందని ఆమె తెలియజేశారు, అనంతరం కెవికె సమన్వయకర్త డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ వానపాముల తయారీని కుటీర పరిశ్రమగా ఏర్పరచుకొని అదనపు ఆదాయం ఎంతో ముఖ్యమని, జిల్లాలో గత సంవత్సరాలలో ఆర్య పథకంలో భాగంగా 12 యూనిట్లను జిల్లాలో పలు యువతకు అందజేశామన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయి మహేశ్వరి, శిల్పకళ, మహేష్ బాబు,స్వామి చైతన్య లావణ్య ప్రసంగించారు.

సిపిఎం శాఖ కార్యదర్శి సలోమికి మాతృ వియోగం

ప్రజాశక్తి - బద్వేలు

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

వట్టణంలోని సుందరయ్య కాలనీలో సిపిఎం శాఖ కార్యదర్శి సలోమి తల్లి పల్లోలి కాంతమ్మ (88) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు చాంద్ బాష , అన్వర్ బాష , నరసయ్య పాల్గొన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చంద్రహాసనరెడ్డి ఆదేశించారు. గురువారం టేకురుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలకు, ఎంఎల్‌హెచ్‌పిలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యం సాధించక పోయినా, నిర్లక్షంగా విధులు నిర్వహించినా చర్యలు తప్పవన్నారు. నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సచివాలయంలోని సిబ్బందితో అన్ని కార్యక్రమాలపై సమీక్షించారు. సమావేశానికి డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ మేరీ ఎలీషా, ఆరోగ్యవైద్యాధికారులు సాదు వెంకటేశ్వర్లు, నిర్మల దేవి, సుకన్య, సరస్వతి, నాగమ్మ, ఎఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంహెచ్ఒ

మహిళలకు అవగాహన కల్పిస్తున్న సిఐ

దిశ యాప్‌పై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి ఒంటిమిట్ట

ఎస్‌పి అన్బురాజన్ ఆదేశాల మేరకు స్థానిక సిఐ పురుషోత్తంరాజు, ఎస్ఐ మధుసూదనరావు గురువారం దిశ యాప్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్, బస్టాండ్, శ్రీకోదండరామస్వామి ఆలయాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మహిళలకు దిశ యాప్ గురించి తెలియజేశారు. మహిళలు నేరాలపై జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

అంటువ్యాధుల నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి- కడప అర్బన్

జిల్లాలోని ప్రయివేట్ ఆస్పత్రుల్లో అంటువ్యాధుల నమోదు తప్పనిసరిగా చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఖాదరవల్లి అన్నారు. గురువారం ప్రవేట్ ఆసుపత్రుల్లో వ్యాధుల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ వెబ్‌సైట్‌లో వ్యాధులను నమోదు చేయాలని పేర్కొన్నారు. రోగుల రక్తపరీక్ష, చికిత్స వివరాలను నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఖాజా మొయినుద్దీన్, కుమారి, పాలేశ్వర్ పాల్గొన్నారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న డిఎంహెచ్ఒ



క్రీడాకారిణిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి

తేక్వాండోలో కాంస్య పతకం

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

ఢిల్లీలో ఈనెల 6 నుంచి 12 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ తేక్వాండో పోటీలలో పట్టణంలోని టేక్వాండో క్లబ్‌కు చెందిన సంగా భవ్య అండర్ -19 విభాగంలో మంచి ప్రతిభ కనపరచి జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించింది. రాష్ట్రం తరపున పాల్గొని కాంస్య పతకం సాధించిన సంగా భవ్య, మాస్టర్ నాయబ్ రసూల్‌ను ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి అభినందించారు. మంచి సాధన, కృషితో మరిన్ని పతకాలు సాధించి పోరుమామిళ్ల కు మంచి పేరు తేవాలని ఆకాక్షించారు.

ఎంసెట్‌లో 'బిజెఎస్ఆర్'కు ర్యాంకుల పంట

ప్రజాశక్తి - బద్వేలు

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఎంసెట్ ఫలితాలలో పట్టణంలోని డాక్టర్ బిజెఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ బి. వీరశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో సఫీన 3997, భాను తేజ 4960, ప్రమీల 5120, స్రవంతి 6889, వెంకట చైతన్య లహరి 10915, ప్లవ్యశ్రీ 12054, సుమలత 14750, లక్ష్మీ దీప్తి 14923, వైష్ణవి 16259, ప్రవీణ్ 16703, సుమన్ 18034వ ర్యాంకులు సాధించి కళాశాలను అగ్రగామిగా నిలిపారని తెలిపారు. ఇందుకు కారకులైన విద్యార్థినీ విద్యార్థులను, అధ్యాపకులను ప్రిన్సిపల్ , సుభాష్ గాయత్రి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎన్. సుబ్బరాయుడు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శివ శంకర్ రెడ్డి, గురవయ్య, సుదర్శన్ రెడ్డి, వినోద్, జయపాల్, పోలిరెడ్డి, నరసింహ, మస్తాన్ రెడ్డి, సురేష్ బాబు, రామకృష్ణ, జాకీర్ హుస్సేన్, సురేష్ పాల్గొన్నారు.

బిపి పరీక్ష చేయించుకుంటున్న ఎంపిడిఒ నాగప్రసాద్

ఓబన్నపేటలో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

ప్రజాశక్తి - కొండాపురం

కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఓబన్నపేట గ్రామంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని డాక్టర్ వి సుజాత ఆధ్వర్యంలో నిర్వ హించారు. బిసి, షుగర్, పక్షవాతం, నరాల జబ్బు లు, గుండె జబ్బులు, క్యాన్సర్ వ్యాధులకు.. స్వల్పకాలిక వ్యాధులు జలుబు, దగ్గు, జ్వరం, కడుపునొప్పి, తలనొప్పి, విరేచనాలు జబ్బులకు పరీక్షించి మం దులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఎంపిడిఒ నాగప్రసాద్ తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు. ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, అంగ న్వాడీ టీచర్లు, సిహెచ్ఒలు, సూపర్‌వైజర్, సిబ్బంది, ఎంపిహెచ్ఒలు ధనలక్ష్మి, బాలనరసింహులు, సిహెచ్ఎన్ కళావతి, ఆరోగ్య కార్యకర్తలు నాగరాణి, సం జమ్మ, రాము, కిరణ్‌కుమార్, కుళాయమ్మ, సుజాత, అలివేలమ్మ పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందిస్తున్న ఎంపిడిఒ

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని ఓబుళాపురం, కోడిగాండ్లపల్లె, కాండ్లోపల్లి గ్రామాలకు కొత్తగా ఎంపికైన ముగ్గురు వాలంటీర్లకు గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, ఎంపిడిఒ సూర్య నారాయణరెడ్డి వారికి నియామక పత్రాలు అంద జేశారు. సర్పంచు భాస్కర్ రెడ్డి, ఇఒపిఆర్‌డి వీర భద్రుడు పాల్గొన్నారు.

అన్నం వడ్డిస్తున్న దాతలు

అనాథ వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక మదర్ థెరిస్సా అనాథ వృధా శ్రమంలోని వృద్ధులకు అన్న దానం చేశారు. ఓబుల్‌రెడ్డి మునిరెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని చేపట్టారు. పండ్లు, బెడ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. మునిరెడ్డి సతీమణి లక్ష్మమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మట్టి నమూనాలు సేకరించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసే పంట పొలాల్లో ఉన్నతాధికారులు కేటాయించిన మేరకు మట్టి నమూనాలు సేకరించాలని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి సిబ్బందికి సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఆయన క్షేత్రస్థాయి సిబ్బం దితో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లా డుతూ మం డలంలో 342 మట్టి నమూనాలు సేకరించే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలన్నారు. మట్టి నమూనాలకు సంబంధించి యాప్‌లో రైతుల వివరాలు అప్డేట్ చేయాలన్నారు. మట్టి పరిశోధనా కేంద్రానికి నమూనాలను చేర్చాలని కోరారు. మట్టి నమూనాలకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్‌లను సిబ్బందికి అందజేశామన్నారు. రైతుల వివరాలు క్యూ ఆర్ కోడ్‌లోనే పొందుపరుస్తామన్నారు.పిఎం కిసాన్ ఇకెవైసి పెండింగ్ ఉన్న రైతులతో త్వరగా పూర్తి చేయించాలన్నారు. ప్రతి రోజు సిఎం, వైఎస్ఆర్ యాప్‌లు అప్డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు.

మాట్లాడుతున్న ఎఒ వెంకటకృష్ణారెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

కులమత, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాజుల గురువాయపల్లె గ్రామంలో గురువారం సాయంత్రం మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి, సర్పంచు రాజేశ్వరితో కలిసి ఎమ్మెల్యే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి గ్రామ, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సచివాలయం సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్ర మంలో ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, గ్రామ నాయకులు శంకరరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుమంత్ యాదవ్, నాయకులు శివరామిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

19న క్రీడా పాఠశాల మండల స్థాయి ఎంపికలు

చింతకొమ్మదిన్నె : కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా పాఠశాలల్లో 2023 - 24 విద్యా సంవత్సరానికి 4,5వ తరగతిల్లో ప్రవేశాల కోసం ఎంపికల ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు . గురువారం మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 4వ తరగతిలో ప్రవేశానికి 20 సీట్లు బాలికలకు 20 సీట్లు బాలురకు చొప్పున 40 సీట్లకు ఎంపికలు నిర్వహిస్తారని తెలిపారు. కాగా గతేడాది 4వ తరగతి మిగిలిన 11 సీట్లకు (4 సీట్లు బాలికలు 7 సీట్లు బాలురు), ఈ ఏడాది 5వ తరగతిలో ప్రవేశం కల్పిస్తారన్నారు. ఈ ఎంపికలు ఉదయం 8 గంటలకు చింతకొమ్మదిన్నె బయనపల్లి శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహి స్తామన్నారు. వివరాలకు 9866 431 633, 9908 78 3229లలో సంప్రదించాలని కోరారు.

సూచిక లేని మలుపు.. ప్రమాదాలకు నెలవు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని పలు ప్రాంతాలకు వెళ్లే దారుల్లో ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. దీంతో ఆ ప్రాంతాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మలుపులు ఉన్న ప్రాంతంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉండగా, అవి ఎక్కడా కనిపించడం లేదు. ఖాజీపేట నుంచి కమలాపురం వెళ్లే మార్గంలో సుంకేసుల సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రమాదకర మలుపులున్నాయి. ఈ మార్గంలో గతంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఎక్కడా కనిపించడంలేదు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు మలుపు ఉన్నట్లు తెలిసేలా బోర్డులేక ప్రమాదాల గురవు తున్నారు. అలాగే నాగసానపల్లి నుంచి ఖాజీపేట మార్గంలో పలుచోట్ల మలు పులు ఉన్నాయి. ఈ మార్గంలో నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. ప్రమా దకర మలుపులు ఉన్నట్లు వాహనదారులు గుర్తించేలా బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరు తున్నారు. ఈ ప్రాంతంలోనే కాకుండా మండలలోని పలు ప్రాంతాల్లో ప్రమా దకరమైన మలుపులు ఉన్నాయని, వాటిని గుర్తించి మలుపులు ఉన్నట్లు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. రోడ్లు, భవనాల శాఖ అధికారులు స్పందించి తక్షణమే బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సుంకేసుల సమీపంలో విద్యుత్ కేంద్రం వద్ద ప్రమాదకర మలుపు

'ఆణిముత్యాలు'తో విద్యార్థులకు ప్రోత్సాహకాలు : డిఇఒ

నిత్యశ్రీరెడ్డికి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న డిఇఒ రాఘవరెడ్డి

ప్రజాశక్తి - ఖాజీపేట

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతులను అందిస్తోందని జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి తెలిపారు. మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఇఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాకు అధిక ప్రాధాన్యతినస్తోందన్నారు. జగనన్న ఆణిముత్యాలు పేరుతో పదవ తరగతిలో నియోజకవర్గస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఖాజీ పేట ఆదర్శ పాఠశాలలో చదివిన అదే మండలానికి చెందిన తవ్వారిపల్లె వాసి తవ్వా నిత్యశ్రీరెడ్డికి మొదటి బహుమతిగా రూ.15వేల నగదు, మెమెం టోతో సన్మానించారు. రెండవ బహుమతిగా రూ.10వేలు, మూడవ బహుమతిగా రూ.5వేలు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : పేదపిల్లలకు ఉన్నత చదువులతో వారికి మంచి భవిష్యత్ ఇవ్వాలన్నదే సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. పది, ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రోత్సా హక బహుమతలు ఇచ్చి వారిని సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి విద్యా రంగంలో నూతన పద్ధతులను ఆవిష్కరించి పెను మార్పులు తీసుకొ చ్చారన్నారు. ఫలితంగా పేదపిల్లలకు బంగారు భవిష్యత్ ఇస్తు న్నారన్నారు. కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, వైస్ ఛైర్మన్ బంగారెడ్డి, విద్యాసంస్థల ప్రధానో పాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేకదృష్టి పెట్టారని పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గూడూరు చిన్నప్ప, ఎపి పౌరసరుకుల శాఖ డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక అహోబిలపురం మెయిన్ పాఠశాలలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ఎంఇఒ వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. జగనన్న ఆణిముత్యాలు విద్యార్థులకు ప్రోత్సాహ నగదు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రోత్సాహ బహుమతిని అందిస్తున్న ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

కరెంట్ బిల్లు ముట్టుకుంటే షాక్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జగన్ ప్రభుత్వంలో హద్దూపద్దూ లేకుండా పెరుగుతున్న కరెంట్ ఛార్జీలతో వినియోగదారులకు షాక్ తగులుతోందని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడని పాదయాత్ర చేసి, ఇప్పుడు అదే బాదుడుతో సమాన్యుల నడ్డివిరుస్తున్నారన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.17.723 కోట్లు ప్రజలపై అదనపు భారం మోపారన్నారు. ఇది చాలదన్నట్లు సర్దుబాటు ఛార్జీల పేరుతో మళ్లీ ఈ ఏడాది రూ.11,270 కోట్ల అదనపు భారంతో పాటు వ్యవసాయ మోటర్లకు స్మార్ట్ మీటర్లు బిగించి మరో రూ.6,888 కోట్లు మోయలేని భారం, డెమొస్టిక్ స్మార్ట్ మీటర్లు బిగించి రూ.1,300కోట్లు భారం జగన్ ప్రభుత్వం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిలాన్‌బాషా, సైమన్, భాస్కర్, రామాంజనేయులు, రఫీ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న నజీర్

అసాంఘిక శక్తులకు అడ్డా పులివెందుల

మాట్లాడుతున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

అసాంఘిక శక్తులకు పులివెందుల అడ్డాగా మారిందని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులి వెందులలో శాంతి భద్రతల పరిస్థితి రోజురోజుకు క్షీణిస్తోందన్నారు. మద్య పానం, మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆరోపించారు. ఇసుక, మద్యం, బియ్యం, గ్రావెల్ మాఫియాలు స్వైరవిహారం చేస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీ నాయకులు పట్టపగలే మట్టి తవ్వకాలు విచ్చలవిడిగా చేపడుతున్నారన్నారు. దొంగతనాలు ఎక్కువయ్యాయని తెలిపారు. గతంలో మద్యం మత్తులో హిజ్రాలపై లైంగిక దాడులు జరిగినట్లు తెలిపారు. ఈ నాలుగేళ్ల పాలనలో అనేక మంది హత్యలకు గురయ్యారన్నారు. ఇప్పటికైనా శాంతిభద్రతలపై వైసిపి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, ధృవకుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, వేమయ్య, శివ, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్, రవి, బద్రి పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని ప్రభుత్వం : సిఐటియు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నెరవేర్చలేదని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం రూ.26 వేలు వేతనం ఇవ్వాలన్నారు. భూముల విలువ పెరిగిన కారణంగా అంగన్వాడీ కేంద్రాల బాడుగలు పెంచాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌గా ప్రతిఅంగన్వాడీ కార్యకర్త, హెల్పర్‌కు రూ.5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాక పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్వాడీ వర్కర్లకు భద్రత లేదన్నారు. పని భారం కూడా తగ్గించాలన్నారు. ధర్నాలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సుబ్బలక్ష్మి, రాజీ, లలిత, గీత, సిఐటియు నాయకులు రాఘవ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

నేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - చాపాడు

స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టుల పునర్విభజనలో భాగంగా చాపాడుకు ఐసిడిఎస్ ప్రాజెక్టు మంజూరైన విషయం తెలిసిందే. ఈ భవనాన్ని శుక్రవారం మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించనున్నారు. ప్రాజెక్టు కార్యకలాపాలు నిర్వహించేందుకు సచివాలయం సమీపంలో ఖాళీగా ఉన్న ఎస్‌సి బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. భవణానికి చిన్నపాటి మరమ్మతులు చేపట్టి రంగులు వేశారు. ఈ ప్రాజెక్టు కింద చాపాడు, దువ్వూరు, బి.మఠం మండలాలున్నాయి. చాపాడు ప్రాజెక్టు సిడిపిఒగా సావిత్రి విధులు నిర్వహిస్తున్నారు. నూతన ప్రాజక్టు ఏర్పాటుతో అంగన్వాడీల పర్యవేక్షణ సులభతరంగా ఉంటుందని సిబ్బంది పేర్కొంటున్నారు.

సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఇ రమణ

ప్రజాశక్తి - కడప

'డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ' కార్య క్రమం ద్వారా తమ దృష్టికి విద్యుత్ విని యోగదారులు తీసుకువచ్చిన విద్యుత్ సమస్యలను తక్షణం పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసు కుంటామని విద్యుత్ ఎస్ఇ ఎస్. రమణ అన్నారు. గురువారం విద్యుత్ భవన్‌లో తన ఛాంబర్ నుంచి 'డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కడప, ఖాజీపేట, కొండాపురం, పోరు మా మిళ్ల, చింతకొమ్మదిన్నె, చాపాడు, పెద్దముడి యం, బద్వేలు ప్రాంతాల నుండి విద్యుత్ సమ స్యలను చెప్పారన్నారు. వాటిని సిబ్బంది తక్షణం పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పి. సుబ్రహ్మణ్యం, జివి సుబ్బారావు, జెఇ కమర్షియల్ ఎన్.లావణ్య పాల్గొన్నారు.

మెడిసిన్‌లో మెరిసిన ఆణిముత్యం

ప్రజాశక్తి - దువ్వూరు

నీట్ ఫలితాల్లో దువ్వూరుకు చెందిన తుపాకుల గురు వైష్ణవి 583 మార్కులు సాధిం చిందని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు, సోదరుల ప్రోత్సాహంతో తాను ఈ మార్కులు సాధించినట్లు పేర్కొంది. తన తల్లిదండ్రుల కల నెరవేర్చాలన్నారు. తండ్రి తుపాకుల చలమయ్య, తల్లి సాధారణ గృహిణి అన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో వైష్ణవి జన్మించింది. అనంతరం వైష్ణవి తల్లిదండ్రులు, సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులతో గురు వైష్ణవి

ఎర్రగుంట్లలో తాగునీటి సమస్య

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నగర పంచాయతీ పరిధిలో తాగునీరు అందక ప్రజలు అల్లాడుతున్నారు. స్థానిక 6, 15 వార్డుల్లో 10రోజులుగా తాగునీరు అందడంలేదు. మిగిలిన వార్డుల్లో కూడా 5, 6 రోజులకు ఒకసారి తాగునీరు వదులుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ మేరకు ఆయా వార్డుల ప్రజలు గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదులు చేశారు. నీటి పన్ను మాత్రం వసూలు చేస్తున్నారు.. సమయానికి తాగునీరు అందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు లేక మూగజీవాలు అల్లాడుతున్నాయని వాపోతున్నారు. సమస్యను మున్సిపల్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళదామనుకుంటే ఆయన కార్యాలయంలో కనిపించే పరిస్థితిలేదన్నారు. అధికారులకు విన్నవిస్తే ఏదోక కారణం చెబుతారే తప్ప.. సమస్యకు పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి తాగునీరు సరఫరా

తాగునీటి సమస్యపై మున్సిపల్ ఎఇ సందీప్‌ను అడగ్గా.. కమలాపురం నుండి ఎర్రగుంట్లకు వచ్చు హెచ్‌డిపిఇ పైప్‌లైన్, పొట్లదుర్తి నుండి వచ్చు డిఎ పైప్‌లైన్ లీకేజీల కారణంగా తాగునీరు అందించలేకపోయామన్నారు. వాటికి మరమ్మతులు చేశామని, శుక్రవారం నుండి యధావిధిగా తాగునీరు అందుతుందన్నారు. తరచూ మోటర్లు మరమ్మతులకు గురవడం కూడా కారణమన్నారు. పాత మోటర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య ఉండదని ఎఇ వివరించారు.

ఇడికి స్వాగతం పలుకుతున్న డిపో అధికారులు

ఆర్‌టిసిని లాభాలబాటలో నడిపించాలి : ఇడి

- ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కష్టపడి పనిచేసి ఆర్‌టిసిని లాభాలబాటలో నడిపించాలని ఇడి వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక ముద్దనూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆర్‌టిసి బస్టాండ్‌ను ఆయన గురువారం పరిశీలించారు. పులివెందుల డిపోలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సమావేశం, అలాగే వివిధ సెక్షన్‌లో ఉత్తమ ఉద్యోగులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ శిక్షణలో నైపుణ్యం సాధించిన డ్రైవర్లు, కండక్టర్లు, డీజిల్ సేవింగ్ సిబ్బందిని, స్పెషల్ టైపులో ఉత్తమ తమ సేవలు అందించిన కొండయ్యపల్లె వెలుగులో పివిజినాథ్, వైవి యన్ బాబు, ఈశ్వరయ్య, ఎస్‌టిఎం బాషా, ఈశ్వరయ్య, ఎంజి రెడ్డి, ఎస్ఎం షరీఫ్‌తోపాటు వివిధ సెక్షన్‌లలో ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్ర మంలో డిపిటి ఒ.గోపాల్‌రెడ్డి , సిఎం ఇభాస్కర్, ఎంవిఐ ప్రసాద్, ఇఇ రమణ, డిఎం ఉమా మహేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్లు, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు

సిఇ నాగరాజుకు వినతి పత్రమిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

క్రమబద్ధీకరించాలని సిఇకి వినతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని ఆర్‌టిపిపిలో 2014 నాటికి అయిదేళ్లు పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వ జిఒ ప్రకారం క్రమబద్ధీకరించాలని సిఇ నాగరాజుకు వినతిపత్రమిచ్చారు. ఆ మేరకు ఆయన గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ ఆర్‌టి పిపి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు కాలుష్యానికి గురవుతున్నారని, వారికి పరిశ్రమలో ఉపాధి కల్పించాలని అప్పటి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 802 మంది తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా, అప్పట్లో ఉన్న పరిస్థితుల దృష్ట్యా 2008లో 51 మందికి కాంట్రాక్ట్ కార్మికులుగా ఉపాధి కల్పించారని తెలిపారు. 15ఏళ్ల నుండి చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ భారంగా కొనసాగిస్తున్నామన్నారు. జిఒ ప్రకారం పూర్తిగా అర్హులమని గుర్తించి క్రమబద్ధీకరించేందుక చర్యలు తీసుకోవాలని సిఇ నాగరాజును కోరారు. కార్యక్రమంలో గంగాధర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, కుమార్‌రాజా, శివానందరెడ్డి పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తను పరామర్శించిన అఫ్జల్‌ఖాన్

ప్రజాశక్తి - కడప

కడప నియోజకవర్గంలో ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న 27వ డివిజన్‌కు చెందిన పార్టీ కార్యకర్త ఆరిఫ్‌ను గురువారం వైసిపి కడప నియోజకవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. నిండు ఆయురారోగ్యాలతో కోలుకుని పార్టీ కి మరింత సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ కో- ఆప్షన్ సభ్యులు జహీర్, 27వ డివిజన్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.NO. 111/2020

వంకదార ధనలక్ష్మిదేవి,W/o సుబ్రమణ్యం,హిందూ, 44 సం॥, భర్త పోషణ, డోర్‌నెం.8/463, శివాజీవీది, ప్రొద్దుటూరు. ...వాది

Vs

పోలంకి పవన్‌కుమార్, S/o వరదయ్య, హిందూ, 32సం॥, వ్యాపారం, సాకిన్ డోర్‌నెం.4/1440, హనుమాన్‌నగర్, ప్రొద్దుటూరు. ...ప్రతివాది

సమను

పై నెంబరు దావాను వాది దావా మొత్తం వగైరాలు రాకోరి ప్రతివాది అయిన నీ పైన దాఖలు చేసి వున్నాడు. అట్టి దావా యందు నీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల 30/6/2023వ తేదీన ఉ॥10.30 గం॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా గానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలముగ తెలియజేయడమైనది.

వాయిదా తేది : 30.06.2023

//By Order of the Court//

ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్,
ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.NO. 263/2019

బుశెట్టి రాజశేఖర్, S/o బుశెట్టి శ్రీరాములు, హిందూ, 50సం॥లు, గోల్డ్ బిజినెస్, డోర్‌నెం.11/338-1, మెయిన్ బజార్, ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలం, కడప జిల్లా. ...వాది

Vs

బయపురెడ్డి లక్ష్మినారాయణరెడ్డి, S/o కొండారెడ్డి, 52 సం॥లు, హిందూ, బిజినెస్, డోర్‌నెం.3-551, పుట్లూరు రోడ్డు, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా. ...ప్రతివాది

దావా సమను

పై నెంబరు దావాను వాది, ప్రతివాది అయిన మీ పైన ప్రోనోటు బాకీ వసూలు కోరి రాజశ్రీ పై కోర్టులో దావాను దాఖలు చేసి ఉంటున్నారు. అట్టి దావాలో మీరు హాజరు అగుటకు గానూ 26/6/2023వ తేదీన వాయిదా ఉంటున్నది. సదరు వాయిదా నాడు ఉదయం 10.30 గం॥లకు ఆక్షేపణలు వున్న యెడల ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది : 26.06.2023

//By Order of Court//

C.GURAPPA
Advocate, PRODDATUR.